# నల్లగొండ జిల్లా రాజపత్రము

## ఎక్స్ట్రార్డినరి

అధికారమువలన ప్రచురింపబడినది

నెం. 1086 | నల్లగొండ 2015 | మార్చి నెల | తేది.12/03/2015

## నగర పంచాయతి కార్యాలయము : హుజూర్‌నగర్

**జిల్లా : నల్లగొండ.**

**హుజూర్‌నగర్ నగర పంచాయతి నందు పురపాలక చట్టం 1965 ప్రకారంగా 01.04.2015 నుండి ఆస్తి పన్ను విధించుటకు నోటిఫికేషన్**

లేఖ సంఖ్య ఎ1/483/2014 | **తుది ప్రకటన** | తేది.03.03.2015

ఆంధ్రప్రదేశ్ పురపాలక చట్టం 1965 లో గల షెడ్యూల్ II లోని రూల్ 8 (1) టాక్సేషన్ మరియు ఫైనాన్స్ రూల్స్ ప్రకారము అసెస్‌మెంట్ ఆఫ్ టాక్స్ రూల్స్ 1990లోని రూల్ 2 మరియు 7(2) మరియు 7 (4) ప్రకారము శ్రీయుత కమీషనర్ మరియు సంచాలకులు, పురపాలక పరిపాలన శాఖ, తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ గారి ఆర్. ఓ.సి. నెం. 226/2014-యం1, తేది. 23/09/2014 ననుసరించి నూతనంగా ఏర్పాటు అయిన హుజూర్‌నగర్ నగరపంచాయతి పరిధిలో (4) జోనులుగా విభజించి, ఆస్తి పన్ను మదింపు కొరకు పట్టణములోని వివిధ రకముల నిర్మాణములకు (సెల్లార్ మరియు ఆపై అంతస్తు తో సహా) మరియు వాటి వాడుకలను అనుసరించి కట్టడపు విస్తీర్ణం/భవనపు విస్తీర్ణం యొక్క ప్రతి చదరపు మీటరుకు నిర్ణయించబడిన నెలసరి అద్దె విలువలను ఇందు వెంట జతపర్చిన ఫారం – ఎ నందు ప్రిలిమినరీ నోటిఫికేషన్ ఆర్. ఓ.సి. నెం. ఎ1/483/ 2014, తేది. 26.01.2015 ఈనాడు దిన పత్రిక జిల్లా ఎడిషన్ నందు తేది. 27.01.2015న ప్రచురించనైనది.

ఇట్టి ప్రతి చదరపు మీటరుకు నిర్ణయించబడిన నెలసరి అద్దె పై ఎవరికైన అభ్యంతరములు, సలహాలు లేక సూచనలు ఉన్న యెడల కమీషనర్, నగరపంచాయతి, హుజూర్‌నగర్ గారికి తేది. 10.02.2015లోగా లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరిన మీదట వారి నుండి వచ్చిన అభ్యంతరములను , సలహాలు మరియు గౌరవ సభ్యుల సూచనలు పరిగణలోనికి తీసుకొనబడినవి.

కావున ఈ దిగువ చూపబడిన ఫారం – ఎ లో పొందుపర్చబడిన రేట్లు తుది రేట్లుగా అమలుపర్చుటకై నిర్ణయించుచూ ఇట్టి రేట్లు తేది. 01.04.2015 నుండి అమలు పర్చబడునని హుజూర్‌నగర్ సమస్త పట్టణ ప్రజలకు తెలియజేయనైనది.

తమ విశ్వసనీయ

సం/-

కమీషనర్

నగర పంచాయతి – హుజూర్‌నగర్

Scanned by CamScanner

పొందబడినది. కావున రేట్ల శాతము ప్రకారము తేది: 01.04.2015 నుండి హుజూర్ నగర్ నగర పంచాయతీ పరిధిలోని నివాసము, నివాసేతర భవనములపై మరియు ఖాళీ స్థలములపై ఆస్థిపన్ను విధించబడునని తెలియజేయడమైనది అని జిల్లా గెజిట్ నందు ప్రకటించడమైనది. తదుపరి పట్టణములోని అన్ని ఇండ్లను కొలతలు మిగిలిన అన్ని వివరములు ఈ-మాస్ సైట్ నందు నమోదు చేయడమైనది. తదుపరి ఈ-మాస్ ద్వారా స్పెషల్ నోటీసులు తీసుకొని, ప్రజలకు పంపిణీ చేయడమైనది. తదుపరి ఇండ్ల యొక్క డిమాండ్ నోటీసులు కూడా ప్రింటింగ్ తీసుకొని ప్రజలకు పంపిణీ చేయనైనది. తదుపరి ఇండ్ల పన్నులు పెరిగినవని ప్రజల నుండి అనేక పిర్యాధులు వచ్చినవి. పట్టణములో అన్ని పార్టీల వారు అఖిల పక్షాల వారు కలిసి దర్నాలు, రాస్తారోకోలు, బంద్‌లు చేపట్టుట జరిగినది. దీనిపై కమిటీవారు చర్చించి గతములో చేసిన తీర్మాణము రద్దుచేస్తూ, అట్టి స్థానములో ప్రస్తుతము నివాసములకు 16 శాతము మరియు నివాసేతరములకు 18 శాతముగా నిర్ణయిస్తూ కౌన్సిల్ ఏకగ్రీవముగా తీర్మాణము నెం : 419, తేది: 09.03.2016 ద్వారా తీర్మాణించినైనది.

## షెడ్యూల్

ఆస్థిపన్ను: ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టము 1965 సెక్షన్ 85 ప్రకారము కోదాడ పురపాలక సంఘము పరిధిలోని భవనములు మరియు స్థలములపై తేది: 01.04.2015 నుండి క్రింద చూపబడిన విధముగా పన్ను రేటు విధించుటకు పురపాలక సంఘ కౌన్సిల్ నిర్ణయించనైనది.

| ఆస్థిపన్ను స్వభావము | సంవత్సరపు అద్దె విలువలో ఆస్థిపన్ను విధించుటకు ప్రతిపాదించబడిన శాతము | |
|---|---|---|
| | నివాస భవనములు | నివాసేతర భవనములు |
| సాధారణ ప్రయోజనములకు పన్ను | 7 % | 8 % |
| నీటిపన్ను | 3 % | 3 % |
| డ్రైనేజి పన్ను | 2 % | 3 % |
| స్కావెంజింగు పన్ను | 2 % | 2 % |

Scanned by CamScanner

| | | |
|---|---|---|
| లైటింగు పన్ను | 2 % | 2% |
| మొత్తం | 16% | 18 % |

వ్యవసాయ పనులకు ఉపయోగించని మరియు భవనములకు చుట్టుప్రక్కల లేని భూముల మీద (ఖాళీ స్థలములు) వాటి మూలధనములో దిగువ తెలిపిన శాతము ఆస్థిపన్ను విధించుటకు ప్రతిపాదించనైనది.

| ఆస్థిపన్ను స్వభావము | మూలధనము విలువలో విధించబడు ఆస్థిపన్ను శాతము |
|---|---|
| సాధారణ ప్రయోజనములకు పన్ను | 0.10 % |
| నీటిపన్ను | 0.04 % |
| డ్రైనేజి పన్ను | 0.02 % |
| స్కావెంజింగు పన్ను | 0.02 % |
| లైటింగు పన్ను | 0.02 % |
| మొత్తం | 0.20 % |

పైన తెలిపిన ఆస్థిపన్నులు 01-04-2015 వ తేదినుంచి విధించుటకు ప్రతిపాదించనైనది.

(నోటు : ఒక రూపాయి ఆస్థిపన్నుకు 8 పైసలు గ్రంధాలయ సెస్సు విధించబడును)

పైన చూపబడిన విధముగా హుజుర్ నగర్ నగర పంచాయతీ పరిధిలో ఆస్థిపన్నులు 01-04-2015 వ తేదినుంచి విధించుటకు కౌన్సిల్ ఆమోదించినందున ఇట్టి ప్రతిపాదనను శ్రీయుత జిల్లా కలెక్టర్ , నల్లగొండ గారి ఆమోదముతో జిల్లా గెజిట్ నందు ప్రచురించుటకుగాను తదుపరి ఆదేశముల నిమిత్తము సమర్పించనైనది.

9/3/16

9/3/16

9.3.16

Scanned by CamScanner